విజయవంతంగా గ్రామసభ

ఏ ఈ ఆర్ ఓ మహమ్మద్ నయీముద్దీన్

విశ్వంభర, నాంపల్లి : ఎస్ ఐ ఆర్ 2026 ఫేజ్ 3 లో భాగంగా నాంపల్లి మండల కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభ విజయవంతమైనట్లు నాంపల్లి ఏఈఆర్ఓ మహమ్మద్ నయీముద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలనలో మ్యాపింగ్ కానీ ఓటర్లందరికి నోటీసులు అందజేయడం జరిగిందని తెలిపారు. మ్యాపింగ్ కానీ ఓటర్లు సమర్పించాల్సిన అవసరమైన పత్రాలు ఆధార వివరాలు సంబంధిత బి ఎల్ వో లు ఓటర్లకు వివరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయినప్పటికీ ఏవైనా లోపాలు అసమానతలు గుర్తించిన ఓటర్లు కు నోటీసులు ఇవ్వబడతాయని అన్నారు. వారు కూడా సంబంధిత పత్రాలతో నిర్దేశించిన తేదీలలో హియరింగుకు రావాలని తెలిపారు. కొత్తగా ఓటరు గా నమోదు కావాలనుకునే అర్హత కలిగిన పౌరులు ఫారం 6 సమర్పించవచ్చు. ఓటర్ పేరు తొలగింపుకు ఫారం 7, ఓటర్ వివరాల్లో మార్పులు సవరణలు లేదా నివాసం మార్పు కోసం ఫారం 8 సమర్పించవచ్చు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ, బి ఎల్ వో లు, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

అడిషనల్ ఏఈఆర్ఓ నాంపల్లి నాగలక్ష్మి

విశ్వంభర, అబిడ్స్ : గ్రామసభ ను సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ ఏఈఆర్ఓ నాంపల్లి నాగలక్ష్మి తెలిపారు. గురువారము ఎస్ ఐ ఆర్ 2026 ఫేజ్ 3 లో భాగంగా గోషామహల్ నియోజకవర్గం నాంపల్లి మండలం ఇస్సామియా బజార్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన గ్రామ సభ లో ఆమె మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలనలో మ్యాపింగ్ కానీ ఓటర్లందరికి నోటీసులు అందజేయడం జరిగిందని తెలిపారు. మ్యాపింగ్ కానీ ఓటర్లు సమర్పించాల్సిన అవసరమైన పత్రాలు ఆధార వివరాలు సంబంధిత బి ఎల్ వో లు ఓటర్లకు వివరిస్తారని తెలిపారు. మ్యాపింగ్ అయినప్పటికీ ఏవైనా లోపాలు అసమానతలు గుర్తించిన ఓటర్లు కు నోటీసులు ఇవ్వబడతాయని అన్నారు. వారు కూడా సంబంధిత పత్రాలతో నిర్దేశించిన తేదీలలో హియరింగుకు రావాలని తెలిపారు. కొత్తగా ఓటరు గా నమోదు కావాలనుకునే అర్హత కలిగిన పౌరులు ఫారం 6 సమర్పించవచ్చు. ఓటర్ పేరు తొలగింపుకు ఫారం 7, ఓటర్ వివరాల్లో మార్పులు సవరణలు లేదా నివాసం మార్పు కోసం ఫారం 8 సమర్పించవచ్చు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఏ, బి ఎల్ వో లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభయ ఆంజనేయ స్వామి దేవాలయం వార్షికోత్సవం

విశ్వంబర, ఎల్బీనగర్ : సరూర్ నగర్ డివిజన్ పంజాల అనిల్ కుమార్ లో నెలకొన్న అభయ ఆంజనేయ స్వామి విజయదుర్గ సమేత ఉమామహేశ్వర దేవాలయం పంచమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా గురువారం ప్రారంభం అయ్యాయి.వేడుకల్లో భాగంగా గణపతి పూజ, పుణ్యహవాచకం, దీక్ష దారణ అఖండ దీప స్థాపన, అంకురారోహన, సర్వ తోభద్ర మండపార్చన అనంతరం ఉమామహేశ్వర స్వామికి పంచామృత విశేష ద్రవ్య అభిషేకం నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమం లో ఆలయ కమిటీ నిర్వాహకులు ఇంటూరి అంకిరెడ్డి, దివ్యా రెడ్డి, హైకోర్టు విశ్రాంత న్యాయ మూర్తి వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత న్యాయ మూర్తి దంపతులను ఘనంగా శాలువా తో సత్కరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసారు.

వివాహ వేడుకల్లో మద్దెల సునీల్ బాబు

విశ్వంభర, గడ్డి అన్నారం : మాజీ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ క్యాంపెయినింగ్ కమిటీ చైర్మన్, ఎల్బీ నగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ మధు యాష్కీ గౌడ్ మేనకోడలు సంజన సాగర్ వివాహ వేడుకలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి తో కలిసి వధూవరులను ఆశీర్వదించి, నూతన దంపతులకు హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపిన గడ్డిఅన్నారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దెల సునీల్ బాబు.

బోనం తెలంగాణ ప్రాణం: ఈవో స్రవంతి

విశ్వంభర, సరూర్ నగర్ : బోనం తెలంగాణ ప్రాణమని సరూర్ నగర్ రైతు బజార్ ఈవో స్రవంతి రెడ్డి అన్నారు. గురువారము రైతు బజార్ లో ఘనంగా బోనాల వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతి, సాంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతిక అని కొనియాడారు. ప్రతి సంవత్సరం రైతు బజార్లో బోనాల పండుగను ఎంతో ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, రైతులు, స్వామి గౌడ్, శ్రీశైలం , విజయపురి కాలనీ వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీ, ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ మేనకోడలు సంజన వివాహం సందీప్ తో శంషాబాద్ లోని సియారా కన్వెన్షన్ లో వైభవంగా జరిగింది. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, కాలేరు వెంకటేష్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దాము మహేందర్ యాదవ్ పలువురు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

(విశ్వంభర, శంషాబాద్)

బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు కుట్ర

విశ్వంభర, హైదరాబాద్ : బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క (హరీష్ రావు) తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ కు చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచిన మాదిరిగా కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు తెరవెనుక కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యేలతో ఇటీవలే రహస్య మంతనాలు సాగించాడని...కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని వారితో అన్నాడని చెప్పారు. అటు బీజేపీతోనూ, ఇటు గుంపు మేస్త్రీ తోనూ హరీష్ రావుకు లాలూచీ ఉందన్నారు. ఇక రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి ఆంధ్రా ఏజెంట్ గా మారడని విమర్శించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల బాగు కోసం పనిచేయకుంటే ఊరుకోమని హెచ్చరించారు.

బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునే కుట్ర..

చేరదీసి రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్‌రావు సిద్ధమయ్యాడని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తిన్నింటి వాసాలు లెక్క పెడుతూ బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకోవాలని కుట్ర చేస్తున్నాడన్నారు. తాను ఏదీ ఆధారాలు లేకుండా మాట్లాడనని... ఇటీవలే మెదక్ జిల్లా ఎమ్మెల్యేలలతో హరీష్ రహస్య మంతనాలు నిర్వహించాడని కవిత చెప్పారు. ఆ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే ఒకరు తనకు ఈ విషయాలు చెప్పారన్నారు. ఎన్టీఆర్ మాదిరిగానే కేసీఆర్ గొప్ప వ్యక్తి అని కానీ కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని ఆ మీటింగ్ లో హరీష్‌రావు కామెంట్లు చేశారని చెప్పారు. బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు అటు గుంపు మేస్త్రీతో ఇటు బీజేపీ తో దోస్తానా చేస్తున్నాడన్నారు. బీజేపీ తో హరీష్ రావు దోస్తీకి సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయన్నారు. రాజ్ పుష్ప స్కైవాక్ ఓపెన్ విల్లాస్ లో బీజేపీ ముఖ్యనేతతో హరీష్ రావు తరచూ సమావేశం అవుతున్నారన్నారు. పాలల్లో పసుపు, మిరియాలు వేసుకోని తాగే ఆ నేత గురించి గూగుల్ చేస్తే తెలిసిపోతుందన్నారు. ఆయనతో మీటింగ్ ఉన్న రోజు హరీష్ రావు అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుంటున్నాడని చెప్పారు. ఇప్పుడు తాను బీఆర్ఎస్ లో లేనని ఆ పార్టీ ఎటు పోయిన సరే తనకు సంబంధం లేదని కవిత అన్నారు. కానీ తిన్నింటి వాసాలు లెక్క పెడుతున్న గుంటనక్క గురించి ప్రజలకు తెలియాలనే ఈ విషయం బయటకు చెబుతున్నానన్నారు.

లండన్ లో గుంటనక్క, గుంపు మేస్త్రీ లాలూచీ..

బీజేపీ తో మాత్రమే కాకుండా గుంపు మేస్త్రీతోనూ ఈ గుంటనక్కకు లాలూచీ ఉందన్నారు. ఇటీవలే వీళ్లు లండన్ లో రహస్యంగా సమావేశమై అగ్రిమెంట్ చేసుకోని లాలూచీ పడ్డారని చెప్పారు. ఒకవేళ గుంటనక్కతో గుంపు మేస్త్రీకి ఎలాంటి లాలూచీ లేకపోతే ఆయన్ను క్విడ్ ప్రో కో కింద అరెస్ట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. హరీష్‌రావు హెల్త్ మినిస్టర్ గా ఉన్న సమయంలో నారాయణ, చైతన్య కాలేజ్ లకు నెలకు రూ. 5 కోట్ల పాలు పోశారన్నారు. 8 ఏళ్ల పాటు ఆ రెండు సంస్థల ద్వారా 960 కోట్లు దండుకున్నారన్నారు. అంతే కాకుండా కామినేని, యశోద, కిమ్స్ లాంటి కార్పొరేట్ హాస్పిటల్స్ కు కూడా పాలు సరఫరా చేశారన్నారు. ఇదంతా క్విడ్ ప్రో కో కిందకు రాదా అని కవిత ప్రశ్నించారు. గతంలో ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అంశంలో హరీష్ పేరు ఎత్తిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారో చెప్పాలని డిమాండ్ చేశారు. కచ్చితంగా వీరి మధ్య లండన్ లో లలూచీ అయ్యిందన్నారు. ఆ లాలూచీ కి సంబంధించిన వివరాలను టీఆర్ఎస్ తరఫున ఒక్కొక్కటిగా బయటపెడతానని కవిత చెప్పారు.

రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ..

అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ అయ్యారని కవిత మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ కు చైర్మన్, వైస్ చైర్మన్ ను ఆంధ్రావాళ్లను నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ చైర్మన్ గా ఉన్న బసవరాజు శ్రీనివాస రాజు అనే వ్యక్తి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అన్నారు. తెలంగాణను ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తికి ఆ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బ్రహ్మణులలో అర్హులు లేరా అని ప్రశ్నించారు. తెలంగాణ వాదులను, దళితులను ఇష్టానుసారంగా తిట్టిన వ్యక్తికి బ్రహ్మణ పరిషత్ చైర్మన్ పదవి ఇచ్చి దాన్ని రౌడీలకు అడ్డాగా మార్చారని మండిపడ్డారు. అటు యాదగిరి గుట్ట బోర్డు మెంబర్లలో ఆంధ్రా హీరో భార్యకు పదవి కట్టబెట్టారని విమర్శించారు. తెలంగాణ వాళ్ల పైసలతో కట్టిన గుడిలో ఆంధ్రావాళ్లకు పెత్తనం ఎలా ఇస్తారన్నారు. జనసేనకు చెందిన ఓ ఎంపీ కుమారుడు 6 కోట్ల కారు వేసుకోని ఒడిశాకు చెందిన 25 ఏళ్ల అమ్మాయిని గుద్ది చంపితే ముఖ్యమంత్రి పట్టించుకోలేదని కవిత గుర్తు చేశారు. ఆతని మీద నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లో తండ్రి పేరు లేదని, అందులో ఎన్నో కాలమ్ లు ఖాళీగా పెట్టారని మండిపడ్డారు. వేరే కేసులలో కూడా ఇదే విధంగా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా అంటూ ప్రభుత్వాన్ని, డీజీపీని ప్రశ్నించారు. ఇలాంటి డొల్ల ఎఫ్ఐఆర్ ను నమోదు చేసినందుకు పోలీసులు సిగ్గుపడాలని కవిత వ్యాఖ్యనించారు. అదే భోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు ప్రగతి భవన్ బారికేడ్లను గుద్దితేనే అతని జీవితాన్ని ఆగం చేశారని గుర్తు చేశారు. తెలంగాణకు చెందిన మైనార్టీ నాయకుని కుమారుడైనందుకే అలా చేశారన్నారు. కానీ ఆంధ్రా నాయకుల కొడుకు యాక్సిడెంట్ చేస్తే పట్టించుకోరా అని నిలదీశారు.

అంతటా ఆంధ్రా పెత్తనమే..

రెడ్ కో ఛైర్మన్ గా, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ గా అటు ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లలో కూడా ఆంధ్రా పెత్తనమే ఉందన్నారు. బయోకాన్ లో తెలుగు మాట్లాడినందుకు 2 వందల మందిని తీసేస్తే ఈ ముఖ్యమంత్రి మాట్లాడడని కవిత అన్నారు. తెలంగాణ జలాలు ఆంధ్రా నాయకుల దోచుకుంటే కూడా ముఖ్యమంత్రికి సోయి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ కూడా కాంట్రాక్టులన్నీ ఆంధ్రా వాళ్లకే ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా ఏజెంట్ గా మారారన్నారు. తెలంగాణ ఇందుకోసమో తెచ్చుకున్నామా అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సీఎం అమెరికా టూర్ కు కేంద్రం పర్మిషన్ ఇవ్వకపోతే ఆయనకు తెలంగాణ గుర్తుకు వచ్చిందన్నారు. కానీ తెలంగాణకు ఇన్ని నష్టాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిజంగా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు గా తెలంగాణ వారిని నియమించాలన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి పనిచేయాలని సూచించారు.

వ్యవస్థీకృత నేరాలు చేసిన బీఆర్ఎస్..

కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ పూర్తిగా కాంప్రమైజ్ అయ్యిందని కవిత అన్నారు. పాల వ్యాపారం కోసం హరీష్‌రావు, ఆంధ్రా దోస్తులు, రియల్ ఎస్టేట్ బిజినెస్ కోసం కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయ్యిందని ఇక తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ అంటోందని కవిత చెప్పారు. కానీ అధికారంలో ఉండగా బీఆర్ఎస్ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిందని కవిత చెప్పారు. ఇరిగేషన్, పాలు వ్యాపారం ఒకరు, రియల్ ఎస్టేట్ ఒకరు, ఇసుక దందాను ఒకరు పంచుకున్నారన్నారు. నేరాలను వ్యవస్థీకృతంగా చేసిన బీఆర్ఎస్ కు మళ్లీ అవకాశం ఇద్దామా అంటూ ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని చెప్పారు. పారదర్శకమైన, అవినీతి లేని, కొత్తవాళ్లకు అవకాశం ఇచ్చేందుకు తాము వచ్చామని కవిత చెప్పారు. తమ పార్టీకి అవకాశం ఇస్తే తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేస్తామని చెప్పారు.



హైదరాబాద్, నారపల్లిలోని కొర్రెముల రోడ్డులో గల సీబీఎస్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన సమీర్ కృష్ణ - సంహిత వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ, కొదుమూరి దయాకర్, మురళి, శ్రీధర్, శ్రీనాథ్, వంశి తదితరులు.



రాధిక X రోడ్డులోని స్వాగత్ గ్రాండ్‌లో సాయికుమార్ - జ్యోతిల వివాహానికి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వీ3 న్యూస్, విశ్వంభర దినపత్రిక ఛైర్మన్ డా. కాచం సత్యనారాయణ.

బిఎల్ఓ లు ప్రజలకు పూర్తి సహకారం అందించాలి

సరూర్ నగర్ తహసీల్దార్ వేణుగోపాల్

విశ్వంభర, ఎల్బీనగర్ : బి ఎల్ ఓ లు ప్రజలకు పూర్తి సహకారం అందించాలని సరూర్ నగర్ తహసీల్దార్ వేణుగోపాల్ అన్నారు. గురువారం సరూర్ నగర్, డాక్టర్స్ కాలనీ డివిజన్ లలో నిర్వహించిన వార్డు సభలకు ఆయన హాజరు అయ్యారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాను ప్రతి ఓటరు తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. గతంలో ఉన్న ఓటర్ల జాబితాలోని వివరాలను ప్రస్తుత డ్రాఫ్ట్ జాబితాతో సరిపోల్చుకుని పేరు, వయస్సు, చిరునామా, కుటుంబ సభ్యుల వివరాలు తదితర అంశాల్లో ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత ఫారం ద్వారా సవరణకు దరఖాస్తు చేయాలని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా లభించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి అభ్యర్థనను అధికారులు నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించుతారని తెలిపారు.. అర్హత ఉన్న ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకునేలా చేయడం, అర్హత లేని నమోదులను నిబంధనల ప్రకారం తొలగించడం, ఓటర్ల జాబితాను ఖచ్చితమైనదిగా, పారదర్శకంగా రూపొందించడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నో మ్యాపింగ్ కేటగిరీలో ఉన్న అర్హులైన ఓటర్లకు అవసరమైన అవగాహన కల్పించడంతో పాటు, వారు సమర్పించే దరఖాస్తులు, ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి న్యాయం చేయాలని సూచించారు. ఓటర్ల వివరాల్లో తప్పులు, చిరునామా మార్పులు, పోలింగ్ స్టేషన్ మ్యాపింగ్‌కు సంబంధించిన సమస్యలను కూడా పారదర్శకంగా పరిష్కరించాలని స్థానిక నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో సరూర్ నగర్ ఆర్ ఐ నవీన్, సినీయర్ కాంగ్రెస్ నాయకులు వక్కలంక శ్రీనివాస్ రావు, బీజేపీ నాయకులు సిద్దు ముదిరాజ్ ,బీఎల్ఓలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విద్యుత్ అంబుడ్స్ మన్ గా మరింగంటి శ్రీనివాస చారి బాధ్యతల స్వీకరణ

విశ్వంభర, హైదరాబాద్ : మరింగంటి శ్రీనివాస చారి, డిస్ట్రిక్ట్ జడ్జ్ (రిటైర్డ్), తెలంగాణ రాష్ట్ర విద్యుత్ అంబుడ్స్ మన్ గా బాధ్యతలు స్వీకరించారు.విద్యుత్ వినియోగదారుల అప్పీళ్లు,ఫిర్యాదులను విద్యుత్ చట్టం,తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ అంబుడ్స్ మన్ పరిష్కరిస్తారు. విద్యుత్ వినియోగదారుల అప్పీళ్లు , ఫిర్యాదులను త్వరితగతిన, న్యాయబద్ధంగా మరియు పారదర్శకంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

విజయవాడ హైవేపై 17 ఫ్లైఓవర్లు త్వరగా పూర్తి చేయాలి

రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

విశ్వంభర, తెలంగాణ బ్యూరో : నిత్యం రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిన హైదరాబాద్ విజయవాడ హైవేను 8 లేన్లుగా విస్తరించడమే పరిష్కారమని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి, తాను కలిసి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని పలుమార్లు కలిసినట్లు గుర్తుచేశారు. ఈ హైవేపై నిత్యం జరుగుతున్న ప్రమాదాలతో ఇప్పటికే వేల మంది తమ ప్రాణాలను కోల్పోయారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. సెక్రటేరియట్‌లో గురువారం రోడ్లు భవనాల శాఖ పరిధిలోని పలు రోడ్లు, ఎన్.హెచ్ ప్రాజెక్టుల పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంతో పాటు ఇటీవల జరిగిన పలు ప్రమాదాలపై మంత్రి అధికారులను ఆరా తీశారు. హైదరాబాద్ విజయవాడ రహదారిలో గుర్తించిన 17 బ్లాక్ స్పాట్స్ పై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్లు,హై మాస్క్ లైట్స్ పనుల పురోగతిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. దాదాపు అన్ని ఫ్లై ఓవర్లు నిర్మాణ చివరి దశలో ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. పెద్దకాపర్తి ఫ్లై ఓవర్ ఇప్పటికే ట్రాఫిక్ అనుమతిస్తుందగా, సూర్యాపేట ఫ్లై ఓవర్ ట్రాఫిక్ అనుమతికి సిద్ధంగా ఉందన్నారు. చిట్యాల ఫ్లై ఓవర్ ఈ దసరా నాటికి పూర్తి చేయాలని, మిగతావి డిసెంబర్ చివరి నాటికి అందుబాటులోకి తేవాలని మంత్రి ఆదేశించారు. ఆ ఫ్లై ఓవర్ల నుండి ఈ సంక్రాంతికి వాహనాల రాకపోకలు సాగాలని అధికారులకు తేల్చి చెప్పారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలపై, కొన్ని చోట్ల రహదారికి రెయిలింగ్ లేని వార్తలపై ఆరా తీసిన మంత్రి... ఎన్.హెచ్.ఎ.ఐ అధికారులకు పలు సూచనలు చేశారు. మూగ జీవులు రహదారిపైకి రాకుండా రెయిలింగ్ తో పాటు, రోడ్ సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నిత్యం జరుగుతున్న ప్రమాదాలు నివారించాలంటే ఈ రహదారి విస్తరణ పనులు త్వరగా చేపట్టాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులతో కలిసి మరోసారి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలుస్తామని... అవసరమైతే ప్రధాన మంత్రిని కూడా కలుస్తామన్నారు. ఎన్.హెచ్ 65 విస్తరణ పనులతో పాటు, బుల్లెట్ ట్రైన్స్, ఇతర ఎన్.హెచ్.ఎ.ఐ ప్రాజెక్ట్స్ త్వరగా చేపట్టాలని కోరతామని మంత్రి పేర్కొన్నారు.

దేప భాస్కర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్కే మహమ్మద్

విశ్వంభర, సరూర్ నగర్ : మహేశ్వరనియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, టిపిసిసి సభ్యుడు దేప భాస్కర్ రెడ్డి పెళ్లిరోజు సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకుడు ఎస్కే.మహమ్మద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న ప్రజా సంక్షేపధకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు. భాస్కర్ రెడ్డి నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పిడి లింగస్వామిగౌడ్, శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవాలయం మాజీ అధ్యక్షుడు రమేష్ నేత, ఖిల్లా మైసమ్మ దేవాలయం మాజీ చైర్మన్ సురేష్, కాంగ్రెస్ నాయకులు బొడ్డుపల్లి మహేందర్, ఎండి రఫీ తదితరులు పాల్గొన్నారు.

రిపోర్టర్లు కావలెను

V3 NEWS
ప్రజా "విశ్వంభర" తెలుగు దిన పత్రిక

ప్రముఖ టీవీ ఛానల్, తెలుగు దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాలు, మండలాల వారిగా రిపోర్టర్లు, కెమెరామెన్స్, వీడియో ఎడిటర్స్, న్యూస్ పేపర్ డిజైనర్స్, గ్రాఫిక్ డిజైనర్, సబ్-ఎడిటర్లు, యాంకర్స్, PCR ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పని చేయుటకు అనుభవం, ఆసక్తి గలవారు కావలెను.

సంప్రదించవలసిన చిరునామా
ఫ్లాట్ నెం. 204, 2వ అంతస్తు, బాదం కాంప్లెక్స్, మెట్రో పిల్లర్ నెం. 1560 ఎదురుగా, చైతన్యపురి × రోడ్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్ - 500 060. తెలంగాణ.

సెల్: 9441222429, 8885402108